# ఒయాసిస్ ఏర్పడటానికి ప్రధాన కారణమైన సూత్రం?

**గ్రూప్-డీ, టెట్ ప్రత్యేకం**

## ఫిజిక్స్



### ద్రవ పదార్థాలు

- ద్రవ పదార్థాల్లో అణువుల మధ్య బంధ దూరం ఎక్కువగా ఉండటం వల్ల, అణువులు ఆ ద్రవంలో స్వేచ్ఛగా చలిస్తాయి.
- ద్రవ పదార్థాల ధర్మాలు
  1. తలతన్యత 2. కేశనాళికీయత
  3. స్నిగ్ధత 4. పీడనం

**తలతన్యత**

- ద్రవ అణువులు పరస్పరం ఒకదానికి మరొకటి దగ్గరగా వచ్చి, తమను తాము చిన్న చిన్న ద్రవ గోళాల వలె అమర్చుకుంటాయి. ఈ ధర్మాన్ని తలతన్యత అంటారు.

**ప్రమాణాలు**

- న్యూటన్/మీటర్ (SI ప్రమాణం)
- డైను/ సెం.మీ (CGS ప్రమాణం)

**అనువర్తనాలు**

- వర్షం చినుకులు, నూనె చుక్కలు, తుషార బిందువులు గోళాకారంగా ఉండటం.
- గ్రీజు పూసిన సన్నని సూది నీటి ఉపరితలంపై తేలడం.
- తలతన్యత వల్ల దోమలు, కీటకాలు నీటిపై నడవగలుగుతాయి/ఈదగలుగుతాయి. అదే నీటిపై కిరోసిన్ చల్లితే తలతన్యత తగ్గి కీటకాలు ఈదలేక నీటిలో మునిగి చనిపోతాయి.
- పచ్చకామెర్ల వ్యాధి నిర్ధారణలో తలతన్యతను లెక్కిస్తారు.
- పెయింట్ బ్రష్‌ను నీటిలో ముంచిన వెంటనే దాని వెంట్రుకలు అన్ని దిశల్లో విడిపోయి, బయటికి తీసిన వెంటనే దగ్గరకు రావడానికి కారణం తలతన్యత.
- నీటికి సబ్బు కలిపితే నీటి తలతన్యత తగ్గుతుంది.

**స్పర్శా కోణం**

- ఒక ద్రవ పదార్థం, ఘన పదార్థంతో ద్రవం లోపల చేసే కోణాన్ని స్పర్శా కోణం అంటారు.
- స్పర్శా కోణం విలువ ఆ ఘన పదార్థాలు, ద్రవ పదార్థాల స్వభావాన్ని బట్టి వేర్వేరుగా ఉంటుంది.

| పదార్థం | స్పర్శా కోణం |
|---|---|
| స్వచ్ఛమైన నీరు/గ్లిజరిన్ | $0^0$ |
| సాధారణ నీరు | $8^0-9^0$ |
| ద్రవ స్థితిలో వెండి | $90^0$ |
| పాదరసం | $135^0-140^0$ |

- ఒక ద్రవం స్పర్శా కోణం 90 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే అది పాత్ర గోడలకు అంటుకొని ఉంటుంది. ఉదా: నీరు
- ద్రవాల స్పర్శ కోణం 90 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే అది పాత్ర గోడలకు అంటుకోదు. ఉదా: పాదరసం. అందుకే దీన్ని థర్మామీటర్లు, భారమితుల్లో ఉపయోగిస్తారు.
- స్పర్శా కోణం 90 డిగ్రీలకు సమానంగా ఉంటే పాత్ర గోడలకు లంబంగా తాకుతుంది. ఉదా: ద్రవ వెండి.

**కేశనాళికీయత**

- సన్నని మందం ఉన్న గొట్టాన్ని కేశనాళం అంటారు.
- కేశనాళాన్ని ద్రవంలో ముంచితే దానిలో ద్రవం ఎగబాకడం లేదా ద్రవ మట్టం పడిపోయే ధర్మాన్ని కేశనాళికీయత అంటారు.

**ఉదాహరణలు**

- కిరోసిన్ స్టవ్‌లో వత్తుల్లో ఉన్న కేశనాళాల వల్ల కిరోసిన్, సన్నని రంధ్రాల గుండా పైకెక్కుతుంది.
- చెట్లలోని పోషక లవణాలతో ఉన్న ద్రవాలు వేళ్ల నుంచి కొమ్మలు, ఆకులకు కేశనాళాల ద్వారా చేరతాయి.
- భూమిలో ఉన్న నీరు తనంతట తానుగా చెట్టు సూక్ష్మవేళ్ల గుండా ప్రయాణించి కాండం ద్వారా కొమ్మలకు చేరుతుంది.
- మండుతున్న కొవ్వొత్తిలో వేడెక్కిన మైనం కరిగి కొవ్వొత్తి ద్వారా పైకి చేరడానికి కారణం కేశనాళికీయతే.
- సిరా పెన్నులోని పాళిలో ఉన్న చీలిక నుంచి కేశనాళికీయత వల్ల సిరా ప్రవహిస్తుంది.
- ఒయాసిస్ ఏర్పడటం కూడా కేశనాళికీయత సూత్రమే ప్రధాన కారణం.

**స్నిగ్ధత**

- ఇది చలనంలో ఉన్న ద్రవ, వాయువుల ధర్మం.
- ప్రవాహి పొరల మధ్య సాపేక్ష చలనాన్ని ఈ బలం వ్యతిరేకిస్తుంది.
- ప్రవాహి వేర్వేరు పొరల మధ్య ఉన్న సాపేక్ష వేగాన్ని నిరోధించే ప్రవాహి ధర్మాన్నే స్నిగ్ధత అంటారు.
- స్నిగ్ధత కింది అంశాలపై ఆధారపడి ఉంటుంది.
  1. ప్రవాహి స్వభావం
  2. వస్తువు ఉపరితల వైశాల్యం
- ఉపరితల వైశాల్యం పెరిగితే స్నిగ్ధత బలాలు కూడా పెరిగి ప్రవాహిల వేగం తగ్గుతుంది.

**ప్రమాణాలు**

- పాస్కల్ సెకండ్ లేదా పాయిస్. ఇది అంతర్జాతీయ ప్రమాణం.
- గాలి స్నిగ్ధత బలాలను ఉపయోగించుకొని పారాచూట్ పని చేస్తుంది.
- పారాచూట్ కిందికి దిగే సమయంలో వేగం తగ్గడంలో ఈ సూత్రమే ఇమిడి ఉంది.
- మనకు లభిస్తున్న ద్రవ పదార్థాల్లో గ్రీజుకు గరిష్ఠమైన స్నిగ్ధత ఉంటుంది. ఆ తర్వాత తేనెకు ఎక్కువ స్నిగ్ధత బలం ఉంటుంది.

**పీడనం**

- వస్తువు ప్రమాణ ఉపరితల వైశాల్యంపై, వైశాల్యానికి లంబంగా పనిచేసే బలాన్ని పీడనం అంటారు.
- పీడనం= బలం, వైశాల్యం

**ప్రమాణాలు**

- డైన్ / సెం.మీ$^2$, న్యూటన్/ సెం.మీ$^2$
- SI పద్ధతిలో ప్రమాణ పాస్కల్
- ఇది అంతర్జాతీయ ప్రమాణం.

**వాతావరణ పీడనం**

- వాయుభారం భూమిపైన కలుగజేసే పీడనాన్ని వాతావరణ పీడనం అంటారు.

**అల్టీమీటర్:** విమానం ఎగిరే ఎత్తును అక్కడి వాతావరణ పీడనాన్ని లెక్కించి తెలుసుకుంటారు. ఈ సూత్రం ఆధారంగా పనిచేసే పరికరాన్ని అల్టీమీటర్ అంటారు.

**బారోగ్రాఫ్:** వాతావరణ పీడనాన్ని నిరంతరం గుర్తించే పరికరాన్ని బారోగ్రాఫ్ అంటారు.

**ఐసోబార్స్:** ఒకే వాతావరణ పీడనం ఉండే ప్రదేశాలను కలిపే రేఖలను ఐసోబార్స్ అంటారు.

**మానోమీటర్:** సిలిండర్లలో బంధించి ఉండే వాయు పీడనాన్ని కొలిచే పరికరమే మానోమీటర్.

**స్పిగ్మోమానోమీటర్:** ఆరోగ్యవంతుడైన మానవుని రక్త పీడనం 120/80 mm of Hg. ఈ రెండు పీడన విలువలను వైద్య పరిభాషలో సిస్టోలిక్, డయాస్టోలిక్ అంటారు. రక్తపీడనాన్ని 'స్పిగ్మో మానోమీటర్' అనే పరికరంతో కొలుస్తారు.

**భారమితి**

- వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరాన్ని భారమితి అంటారు. టారిసెల్లీ అనే శాస్త్రవేత్త 1643లో భారమితిని రూపొందించాడు.
- సముద్ర మట్టం వద్ద వాతావరణ పీడనం 76 సెం.మీ, పాదరస స్తంభం ఎత్తునకు సమానం.
- బారోమీటర్ రీడింగ్ అకస్మాత్తుగా పడిపోవడం తుఫాను రాకను, నెమ్మదిగా తగ్గడం వాన రాకను సూచిస్తుంది.
- బారోమీటర్ రీడింగ్ క్రమంగా పెరగడం సాధారణ పరిస్థితులు ఏర్పడటాన్ని సూచిస్తుంది.
- **అనార్ద్ర భారమితి:** ఈ భారమితిలోని అన్ని భాగాలను ఘన పదార్థాలతో నిర్మిస్తారు. కాబట్టి దీనిలో ఎటువంటి ద్రవ పదార్థాలు లేకపోవడం వల్ల అనార్ద్ర భారమితి అంటారు.

**ప్రవాహి**

- ప్రవహించే పదార్థాన్ని ప్రవాహి అంటారు.
- ద్రవాలు, వాయువులు ఒకచోట నుంచి మరొక చోటుకు ప్రవహిస్తాయి. అందువల్ల వాటిని ప్రవాహిలు అంటారు.
- ప్రవాహి అన్ని దిశల్లో ఒత్తిడిని కలుగజేస్తుంది. ప్రవాహి కలిగించే పీడనాన్ని ప్రవాహి పీడనం అంటారు.
- ప్రవాహి మూడు రకాల పీడనం కలుగజేస్తుంది. అవి.. 1. అథో పీడనం, 2. ఊర్ధ్వ పీడనం, 3. పార్శ్వ పీడనం.

**పాస్కల్ నియమం**

- ఒక ప్రవాహిపై కలుగజేసిన పీడనం అన్ని వైపులకు సమానంగా విస్తరిస్తుందని పాస్కల్ నియమం తెలుపుతుంది.
- వాటర్ సర్వీసింగ్ సెంటర్లలో కార్లను పైకెత్తే యంత్రం, హైడ్రాలిక్ బ్రేకులున్న వాహనం, హైడ్రాలిక్ పంపులు (బోరు పంపులు), ట్రాలీలోని మట్టిని ఏటవాలుగా పైకెత్తే యంత్రం, స్వయంగా మూసుకునే డోర్‌కు బిగించే యంత్రం మొదలగునవి.
- హైడ్రాలిక్ యంత్రాలన్నీ ఈ సూత్రం ఆధారంగానే పని చేస్తాయి.

**బెర్నౌలీ సిద్ధాంతం**

- ఏదైనా ఒక వస్తువు ఉపరితలానికి సమాంతరంగా గాలి వీచేటప్పుడు తలంపైన పీడనం, కింద పీడనం కంటే తక్కువ ఉంటుంది. దీన్నే బెర్నౌలీ సూత్రం అంటారు.
- ప్రవాహి వేగం పెరిగిన చోట పీడనం తగ్గుతుంది.

**అనువర్తనాలు**

- గాలిపటాలు, బెలూన్‌లు, విమానాలు, పారాచూట్‌లు బెర్నౌలీ సూత్రం ఆధారంగా గాలిలో పైకి భూమ్యాకర్షణ శక్తిని అధిగమించి ఎగరగలుగుతాయి.
- ఫ్యాన్లు గాలికి గోడలపై ఉన్న క్యాలండర్, బల్లపై ఉన్న కాగితాలు పైకెగురుతాయి.
- తిరుగుతున్న రెండు ఫ్యాన్ల మధ్య సమాంతరంగా రెండు పటాలను వేలాడదీస్తే ఆ పటాలు పరస్పరం ఒకదాని నుంచి మరొకటి దూరంగా, ఫ్యాన్ల వైపు కదులుతాయి.
- సెంట్ స్ప్రేయర్ బెర్నౌలీ సూత్రంపై ఆధారపడి పని చేస్తుంది.

**ఆర్కిమెడిస్ నియమం**

- ఒక ప్రవాహిలో మునిగి ఉన్న వస్తువు అది స్థానభ్రంశం చెందించిన ప్రవాహి భారానికి సమానమైన భారాన్ని కోల్పోతుంది. దీన్నే ఆర్కిమెడిస్ సూత్రం అంటారు.
- ఏదైనా ఒక వస్తువు ప్రవాహిలో పూర్తిగా లేదా పాక్షికంగా మునిగి ఉన్నప్పుడు అది కోల్పోయిన భారం, వస్తువు తొలగించిన ప్రవాహి భారానికి సమానం.
- ఈ సూత్రం ఉపయోగించి క్రమరహిత వస్తు ఘన పరిమాణం, పదార్థాల సాపేక్ష సాంద్రతను కనుక్కోవచ్చు.
- వస్తువు కోల్పోయిన భారం, తొలగించిన ప్రవాహి భారానికి సమానమైతే వస్తువు తేలుతుంది. ఈ సందర్భంలో వస్తు దృశ్య భారం సున్నా.
- వస్తువు దృశ్య భారం= నిజ భారం- అది కోల్పోయిన భారం.
- ఆర్కిమెడిస్ సూత్రాన్ని ఉపయోగించి పదార్థాల స్వచ్ఛతను మాత్రమే తెలుసుకోవచ్చు.

**ప్లవన సూత్రాలు**

- ప్లవన సూత్రాలను ఆర్కిమెడిస్ ప్రతిపాదించాడు.

**మొదటి సూత్రం:** ఒక వస్తువు సాంద్రత ద్రవ పదార్థం (ప్రవాహి) సాంద్రత కంటే ఎక్కువగా ఉంటే ఆ వస్తువు ద్రవంలో మునుగుతుంది. ఉదా: ఒక గాజు బీకరు ద్రావణంలో ఒక రాయిని వేసినప్పుడు అది మునిగిపోతుంది.

**రెండో సూత్రం:** ఒక వస్తువు సాంద్రత ద్రవ పదార్థం సాంద్రత కంటే తక్కువగా ఉంటే ఆ వస్తువు ద్రవంపై తేలుతుంది. ఉదా: ఒక గాజు బీకరు ద్రావణం ఒక ప్లాస్టిక్/బెండు బంతి తేలుతుంది.

**మూడో సూత్రం:** ఒక వస్తువు సాంద్రత ద్రవ సాంద్రతకు సమానంగా ఉంటే ఆ వస్తువు సగభాగం ద్రవంలో మునిగి మిగిలిన సగభాగం పైన తేలుతుంది. **ఉదా:** ఒక గాజు బీకరు ద్రావణంలో బిరడాను ఉంచితే అది ద్రావణ ఉపరితలంపై సగం పైకి, సగం కిందికి ఉన్నట్లు కనిపిస్తుంది.

**సాంద్రత**

- ద్రవ్యరాశి, ఘన పరిమాణాల మధ్యగల నిష్పత్తిని సాంద్రత అంటారు.
- నీటిపై ఆల్కహాల్, కిరోసిన్, పెట్రోల్ మొదలైనవి తేలడానికి కారణం వాటి సాంద్రత నీటి సాంద్రత కంటే తక్కువ.
- ఎండిన ఆకులను, గడ్డిని నీటిపై వేసినప్పుడు ఆ నీటి మట్టంలో ఎటువంటి మార్పు ఉండదు. ఎందుకంటే నీటి సాంద్రతతో పోల్చినప్పుడు ఈ పదార్థాల సాంద్రత పరిగణనలోకి తీసుకోలేనంత తక్కువ.
- అత్యధిక సాంద్రతగల మూలకం- పాదరసం
- ప్లవన సూత్రాల ఆధారంగా బుష్‌నెల్ అనే శాస్త్రవేత్త జలాంతర్గామిని కనుగొన్నాడు.

**వాయు నియమాలు**

- వాయువు ధర్మాలు ముఖ్యంగా దాని ఘన పరిమాణం, పీడనం, ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటాయి.
- వాయు పీడనాన్ని మానోమీటర్‌తో కనుగొంటారు.

**బాయిల్స్ నియమం**

- స్థిర ఉష్ణోగ్రత వద్ద నియమిత భారం గల వాయు ఘనపరిమాణం దాని పీడనానికి విలోమానుపాతంలో ఉంటుందని బాయిల్స్ నిరూపించాడు. కాబట్టి వాయువుపై కలుగజేసే పీడనాన్ని తగ్గించినప్పుడు ఆ వాయువు ఘనపరిమాణం పెరుగుతుంది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

**సీఎస్ఐఆర్‌లో...**

**సీఎస్ఐఆర్- నార్త్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** సైంటిస్ట్, టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 6
- **వెబ్‌సైట్:** www.neist.res.in

**ఎన్‌పీసీఐఎల్‌లో...**

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 197
- **పోస్టులు:** స్టయిఫండరీ ట్రెయినీ, గ్రేడ్-1 అసిస్టెంట్
- **విభాగాలు:** ప్లాంట్ ఆపరేటర్, హెచ్ఆర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, సీ అండ్ ఎంఎం
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** www.npcilcareers.co.in

**ఐఐటీబీలో...**

**ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** జూనియర్ ఇంజినీర్, టెక్నికల్ సూపరింటెండెంట్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- పోటీ పరీక్షల ప్రత్యేకం: జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'She can operate the Computer' is a ____ verb?

**డీఎస్సీ, ఎస్ఐ, పీసీ, వీఆర్‌వో ప్రత్యేకం**

## ఇంగ్లిష్

**ఏప్రిల్ 27 తరువాయి**

**51. I don't understand what you are talking.**
1) Pronoun
2) Adjective
3) Conjunctive
4) Adverb

**52. I developed the company .... has revenue.**
1) who 2) whose
3) when 4) which

**53. ... gold is essential to me in my daughter's marriage.**
1) A 2) An
3) The 4) No article

**54. Which is not belongs to material noun.**
1) Sand 2) beauty
3) water 4) coal

**55. .. Iron is a useful material.**
1) A 2) An
3) The 4) No article

**56. Match the following sentence:**
1) Proper noun a) Greatness
2) Collective noun b) Rice
3) Common noun c) Chandu
4) Material noun d) Army
5) Abstractive noun e) fruit
1) c, d, e, a, b
2) c, d, a, e, b
3) c, d, e, b, a
4) c, d, a, b, e

**57. I should get Govt.Job in 2025.**
1) Command
2) Possibility
3) Promise
4) Obligation

**58. Which is the right sentence from the following.**
1) How long she has been selling Mangoes?
2) How long have she been selling Mangoes?
3) How long have been she selling Mangoes?
4) How long has she been selling Mangoes?

**59. 1) Will be she my relative?**
2) Will she not be my relative?
3) Won't be she my relative?
4) Won't she be my relative?

**60. If I ...... a bird, I could fly in the air.**
1) am 2) was
3) were 4) will be

**61. She had done maths.**
1) Helping verb - helping verb
2) Helping verb - main verb
3) Main verb - Helping verb
4) Main verb - main verb

**62. If she were C.M., she ..... loans.**
1) will 2) could
3) can 4) must

**63. Choose the right sentence from the following.**
1) Some girls work very well
2) Has she not been working here ?
3) Ravi as well as sings songs regularly.
4) The honesty is the best policy

**64. I saw a girl who is beautiful.**
1) Interrogative pronoun
2) Distributive pronoun
3) Relative pronoun
4) Reciprocal pronoun

**65. Which idea do you follow to get DSC ?**
1) Pronoun 2) Adjective
3) Adverb
4) Conjunction

**66. Some of girls ....are when I need.**
1) helps 2) help
3) helped 4) will help

**67. When I ..... on the bed, A cat fell on me.**
1) slept
2) am sleeping
3) was sleeping
4) will sleep

**68. ........ Gold is a precious metal.**
1) A 2) An
3) The 4) No article

**69. Which is the right sentence from the following?**
1) Myself called her yesterday
2) It is her's choice
3) Ravi has questioned her self
4) Time and tide waits for none

**70. Choose the right sentence ?**
1) Why she has done Maths ?
2) Where hasn't been he working ?
3) Did she did maths ?
4) Does she have money ?

**71. Ramya always .... The meeting.**
1) Conduct
2) Conducting
3) Will conduct
4) Conducted

**72. can I help you? It is a ....**
1) Permission
2) Offering help
3) Command
4) Ability

**73. She need to serve them (Choose the right question?)**
1) Did she need to serve them?
2) Need she to serve them ?
3) Does she need to serve them ?
4) Need she serve them?

**74. Ramya .... to work hard to get DSC.**
1) Dared 2) Always
3) When 4) Used

**75. Raghava wrote a letter yesterday.**
1) Regular verb
2) weak verb
3) Transitive verb
4) intransitive verb



**76. Can I sit here Madam ?**
1) Permission
2) Command
3) Ability
4) Moral Obligation

**77. Bala cheats them.**
1) Does Bala cheat them?
2) Does Bala cheats them?
3) Do Bala Cheats them?
4) Can Bala cheat them?

**78. We have been driving the car for two hours.**
1) Have we been drive the car for two hours?
2) Have we been driving the car for two hours?
3) Has we been driving the car for two hours?
4) Have we been driven the car for two hours?

**79. Smita catches the bus regularly.**
1) Does smita catches the bus Regularly?
2) Does smita catch the bus Regularly?
3) Do smita catch the bus regularly?
4) Will smita catch the bus regularly?

**80. They will watch T.V.**
1) Will they watch T.V.?
2) Won't they watch T.V.?
3) Do they watch T.V.?
4) Didn't they watch T.V.?

**81. They collected money.**
1) Did they collected money?
2) Did they collect money?
3) Did they collect money?
4) Will they collect money

**82. She sells mangoes.**
1) Does she sells mangoes?
2) Does She sell mangoes?
3) Have she sold mangoes?
4) Did she sell mangoes?

**83. They did not understand it.**
1) Did they understand it?
2) Didn't they understand it?
3) Did they understood it?
4) will they understand it?

**84. She is not strong**
1) Is the strong?
2) Will she strong?
3) Wasn't she strong?
4) Isn't she strong?

**85. ......... America is the richest country.**
1) a 2) an 3) the
4) No article

**86. Which is the following material noun.**
1) Parliament 2) Office
3) Water 4) Knowledge

**87. ..... Honesty is the best policy.**
1) a 2) an
3) the 4) No article

**88. I saw the beauty of Glance.**
1) Adjective 2) Adverb
3) Noun 4) Pronoun

**89. ....... Iron is a useful metal to me.**
1) a 2) an
3) the 4) No article

**90. It is my choice.**
1) Noun 2) Pronoun
3) Adjective 4) Adverb

**91. Something is wrong.**
1) Interrogative pronoun
2) Distributive pronoun
3) Demonstrative pronoun
4) Indefinitive pronoun

**92. This work belongs to him.**
1) Noun 2) Pronoun
3) Adjective 4) Adverb

**93. That is not your choice.**
1) Noun 2) Pronoun
3) Adjective 4) Adverb

**94. Either Srinu or Rajesh .... to temple Everyday.**
1) go 2) goes
3) gone 4) will go

**95. This is not yours.**
1) Noun 2) Pronoun
3) Verb 4) Adjective

**96. If I .... you, I could solve any problem.**
1) an 2) were
3) was 4) is

**97. She can operate the computer.**
1) Irregular verb
2) Strong verb
3) Transitive verb
4) Intransitive verb

**98. Choose the plural form from the following 'mouse'**
1) mine 2) made
3) mice 4) miec

**99. Choose the plural form of tooth.**
1) Toothen 2) Teeth
3) Toothed 4) Tine

**100. Choose the right sentence from the following.**
1) Ravi, you and I saw a temples
2) You I and Ravi saw a temple
3) You, Ravi and I saw a temple
4) Ravi, I and you saw a temple

***ANSWER***

| | | | |
|---|---|---|---|
| 50.4 | 51.3 | 52.4 | 53.3 |
| 54.2 | 55.4 | 56.2 | 57.2 |
| 58.4 | 59.4 | 60.3 | 61.2 |
| 62.2 | 63.3 | 64.3 | 65.2 |
| 66.1 | 67.3 | 68.4 | 69.4 |
| 70.4 | 71.4 | 72.2 | 73.4 |
| 74.2 | 75.3 | 76.1 | 77.1 |
| 78.2 | 79.2 | 80.1 | |
| 81.2 or 3 | 82.2 | 83.2 | 84.4 |
| 85.4 | 86.3 | 87.4 | 88.3 |
| 89.3 | 90.3 | 91.4 | 92.3 |
| 93.2 | 94.2 | 95.2 | 96.2 |
| 97.3 | 98.3 | 99.2 | 100.3 |

**Rajkumar**
**Facalty**
**Akr Study Circle**
**Vikarabad**